| Roll No. | | | | | | | | | | | | Serial No. of Q. C. A. B. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 56 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 24

Total No. of Questions : 56 ] [ Total No. of Printed Pages : 24

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **85-L** ವಿಷಯ : ಸಮಾಜ ವಿಜ್ಞಾನ

**Code No. : 85-L** **Subject : SOCIAL SCIENCE**

(తెలుగు భాషాంతర)

( Telugu Version )

ದಿನಾಂಕ : 10. 04. 2013 ] [ Date : 10. 04. 2013

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಪರಮಾವಧಿ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

**FOR OFFICE USE ONLY**

| Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks | Q. No. | Marks |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | | 13. | | 25. | | 37. | | 49. | |
| 2. | | 14. | | 26. | | 38. | | 50. | |
| 3. | | 15. | | 27. | | 39. | | 51. | |
| 4. | | 16. | | 28. | | 40. | | 52. | |
| 5. | | 17. | | 29. | | 41. | | 53. | |
| 6. | | 18. | | 30. | | 42. | | 54. | |
| 7. | | 19. | | 31. | | 43. | | 55. | |
| 8. | | 20. | | 32. | | 44. | | 56. | |
| 9. | | 21. | | 33. | | 45. | | × | |
| 10. | | 22. | | 34. | | 46. | | × | |
| 11. | | 23. | | 35. | | 47. | | × | |
| 12. | | 24. | | 36. | | 48. | | × | |
| | | | | | | | | ***Total Marks*** | |

| Total Marks in words | | Grand Total | |
|---|---|---|---|

| | | | |
|---|---|---|---|
| 1. ✓ | | ✓ | ✓ |
| 2. ✓ | | | |
| *Signature of Evaluators* | *Registration No.* | *Signature of the Deputy Chief* | *Signature of the Room Invigilator* |

సామాన్య గమనికలు :

i) ఈ ప్రశ్నోత్తర పుస్తకములో వస్తునిష్ఠ మరియు విషయనిష్ఠ మాదిరి గల మొత్తము 56 ప్రశ్నలున్నవి.

ii) ప్రతియొక్క వస్తునిష్ఠ మాదిరి ప్రశ్నకు జవాబులను వ్రాయుటకు స్థలముల నివ్వబడినది. సరియైన జవాబును ఎన్నుకొని ఇచ్చిన స్థలములో క్రమాక్షరము తోడ పూర్ణ జవాబులను వ్రాయవలెను.

iii) విషయనిష్ఠ మాదిరి ప్రశ్నల జవాబులకు తగినంత ఖాళీ స్థలముల నివ్వబడినది. జవాబులను తగిన స్థళములలోనే వ్రాయవలెను.

iv) వస్తునిష్ఠ మాదిరి మరియు విషయనిష్ఠ మాదిరి ప్రశ్నలకు ఇచ్చిన సూచనలను అనుసరించవలెను.

v) విద్యార్థులు పెన్సిల్ నుండి జవాబులను వ్రాయరాదు. పెన్సిల్ నుండి వ్రాసిన జవాబులను మూల్యాంకనమునకు పరిగణించబడదు. ( గ్రాఫులు, రేఖాపటములు మరియు భూపటములను వదలి ).

vi) బహు-ఎన్నిక, ఖాళీ స్థలములను భరించునది, జతపరచు ప్రశ్నల విషయములో తుడిచి వ్రాయునది/దిద్ది వ్రాయునది/గుర్తుపెట్టునది చేసినచో మూల్యాంకనమునకు అనర్హమగును.

vii) ప్రశ్న పత్రికను చదువుట కోసం 15 నిమిషాల కాలావకాశములను ఇవ్వబడినది.

I. ఈ క్రింది ప్రశ్నలకు లేదా అసంపూర్ణ కథనములకు నాల్గేసి పర్యాయ జవాబులను ఇవ్వబడినది. వాటిలో అతి సూక్తమైన పూర్ణ జవాబును ఎన్నుకొని, జవాబుకు ఇచ్చిన స్థలములోనే క్రమాక్షరము తోడ పూర్ణ జవాబును వ్రాయుము : $15 \times 1 = 15$

1. దేశ వ్యాప్తంగా అన్నికాలాలకు ట్రంకు రోడ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధంచేసిన గవర్నరు జనరల్

(A) లార్డ్ డల్హౌసి

(B) లార్డ్ విలియం బెంటింక్

(C) లార్డ్ కార్నవాలిస్

(D) లార్డ్ వెల్లస్లీ

జవాబు : ______________________

2. బ్రిటీషువారికి విరుద్ధంగా రచనలుచేసి జైలుపాలైన బిజాపూరు విలేఖరి

(A) జయరావ్ నరగుంద

(B) R.R. దివాకర్

(C) హనుమంత రావ్ మోహ్రె

(D) K.C. రెడ్డి

జవాబు : ______________________________

3. ఒరిస్సాలో స్థిరపడ్డ తూర్పు పాకిస్తానీ శరణార్థుల ఆశ్రయానికై చేపట్టబడ్డ ప్రణాళిక

(A) హిరాకుడ్ ప్రణాళిక

(B) గంగా కావేరి ప్రణాళిక

(C) దండకారణ్య ప్రణాళిక

(D) మండగోడ్ మరియు బైలుకుప్పె ప్రణాళిక

జవాబు : ______________________________

4. కింది గుంపులలో NAM కూటంల సరైన నాయకుల గుంపు ఏది

(A) సుకర్నో, ముస్సోలిని, నెహ్రూ, నాసర్

(B) నెహ్రూ, గాంధీజి, నాసర్, టిటో

(C) సుకర్నో, నాసర్, టిటో, నెహ్రూ

(D) టిటో, నాసర్, నెహ్రూ, అడాల్ఫ్ హిట్లర్

జవాబు : ______________________________

5. కొత్త డీల్ పాలసి యొక్క ఫలితాంశం

(A) మరొక్క మారు USA ఆర్థిక శక్తిగా ఎదిగింది

(B) USA మరియు చైనాల మధ్య స్నేహం మరింత పెరిగింది

(C) IIవ ప్రపంచ యుద్ధంలోకి అమెరికా ప్రవేశించింది

(D) పర్ల్‌హార్బరుపై అమెరికా పట్టు సడలింది

జవాబు : ______

6. జర్మనీ నుండి హిట్లరు మరి ముస్సోలిన్ ఎక్కడి వాడు

(A) అమెరికా

(B) రష్యా

(C) ఇటలి

(D) చైనా

జవాబు : ______

7. మహిళా సాధికారిక సంవత్సరంగా ప్రకటించబడిన సంవత్సరం

(A) 2001

(B) 2010

(C) 1999

(D) 2004

జవాబు : ______

8. ఒక ప్రాంతం లేదా రాష్ట్రానికి అతివిధేయతను ఇలా అంటారు

(A) వర్గ తత్వం ( Communalism )

(B) ప్రాంతీయ తత్వం

(C) భాషాభిమానం

(D) జాతి తత్వం

జవాబు : ______

9. భారతదేశంలో ఆశ్రయం పొందిన టిబెట్ మత పెద్ద

(A) చు ఇన్-లాయ్

(B) మావో త్సె-తుంగ్

(C) దలై లామ

(D) సన్ యాట్సెన్

జవాబు : ______

10. ముంగారు వర్షంను ఏ రాష్ట్రంలో 'మ్యాంగో షవర్' అని పిలుస్తారు

(A) కర్నాటక

(B) ఆంధ్ర ప్రదేశ్

(C) తమిళునాడు

(D) కేరళ

జవాబు : ______

11. సతత హరితారణ్యాలకు మహోగని, ఖర్జూరం మరియు తాటి చెట్లు ఏ అడవికి చెందుతాయి

(A) మాంగ్రోవ్ హరితారణ్యాలు

(B) ట్రాపికల్ డెసిడ్యుయస్ అరణ్యాలు

(C) హిమాలయ హరితారణ్యాలు

(D) ఎడారి సస్యసంపద

*జవాబు :* ________________________________

12. సౌరశక్తి ఉత్పాదనకు భారతదేశం ప్రాముఖ్యతనిచ్చింది ఎందుకనగా

(A) దాని అభివృద్ధికి అనుకూలమైన ప్రదేశం

(B) అదొక స్థిర శక్తి

(C) అదొక పునరుత్పత్తికాగల శక్తి మూలం

(D) దానిని పరిమిత ఉద్దేశానికై మాత్రం ఉపయోగింపబడును

*జవాబు :* ________________________________

13. భారత దేశపు రూర్ ఏది

(A) ఛోటా నాగపూర్ పీఠభూమి

(B) ఘోరఖ్‌పూర్

(C) ముంబయి

(D) ఉత్తర భారత సమతలం

*జవాబు :* ________________________________

14. వస్తువులకు వస్తువుల మార్పిడిని ఇలా అంటారు

(A) ఎంట్రెపాట్ వ్యాపారం

(B) దిగుమతి

(C) ఎగుమతి

(D) చార్టర్ విధానం

జవాబు : ____________________

15. రైతుల సమస్యలను అధిగమించడానికై కర్ణాటక ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రణాళిక పేరు

(A) పనికి ఆహారం

(B) రైత మిత్ర

(C) 20 అంశాల ప్రణాళిక

(D) భూపరిమితి స్వాధీనం

జవాబు : ____________________

II. ఈ క్రింది ఖాళీ స్థలములను సూక్తమైన పదములతో భర్తీచేయుము : 5 × 1 = 5

16. మూడవ కార్నాటిక్ యుద్ధ కాలంలో ఫ్రెంచి గవర్నరు ..............................................

17. కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లి యొక్క అధ్యక్షులు .......................................................

18. జాతి వివక్షతను ఖండించిన మొదటి వ్యక్తి ..............................................................

19. భారతదేశంలో అత్యంత ఉష్ణోగ్రత నమోదైన ప్రదేశం ..................................................

20. గ్రామీణ జనులు ఎక్కువగా తాము ....................................................... పరిశ్రమలో పాల్గొంటారు.

III. 21. ఈ క్రిందనిచ్చిన **A** పట్టికలోని అంశములను **B** పట్టిక అంశములతో జతపరచుము : 5 × 1 = 5

| ***A* పట్టిక** | | ***B* పట్టిక** | |
|---|---|---|---|
| a) | సుప్రీం కోర్టు | i) | మింటో మార్లే సంస్కరణలు |
| b) | ప్రత్యేక కమ్యునల్ ఎలెక్టొరేట్ | ii) | దయానంద సరస్వతి |
| c) | D.A.V. పాఠశాలలు | iii) | ఆనిబెసెంటు |
| d) | స్త్రీ పురుష తులన | iv) | రెగ్యులేటింగ్ చట్టం |
| e) | సెంట్రల్ హిందూ కాలేజి | v) | తారాబాయి షిండే |
| | | vi) | Col. ఓల్కాట్ |
| | | vii) | రాజా రాంమోహన రాయ్ |
| | | viii) | మాంటేగ్ మరియు చేంస్ఫోర్డ్ సంస్కరణలు |

జవాబులు : a) ______________________________

b) ______________________________

c) ______________________________

d) ______________________________

e) ______________________________

IV. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో జవాబు వ్రాయుము : 9 × 1 = 9

22. సైన్య సహకార పద్ధతిని ఎవరు అమలు పరచారు ?

23. మొదటి ప్రపంచ సంగ్రామంలో అమెరికా ఎందువల్ల పాల్గొనింది ?

24. ప్రభుత్వం లోకాయుక్తను ఎందుకు నియమించింది ?

25. SAARC ప్రధాన కార్యాలయం ఎక్కడవుంది ?

26. 'వీటో' అధికారం అంటె ఏమిటి ?

27. 'మాంగ్రోవ్ అరణ్యాల' ప్రత్యేక లక్షణం ఏమిటి ?

28. పైప్‌లైన్‌ల ద్వారా సాగింపబడే వస్తువులేవి ?

29. వెల్‌ఫేర్ స్టేట్ అనగానేమి ?

30. ఐక్యరాజ్య ( UNO ) సమితి స్థాపనకు కారణమేమి ?

V. ఈ క్రింది ప్రశ్నలకు ప్రతియొక్కటికి *రెండు* వాక్యములలో జవాబు వ్రాయుము : $16 \times 2 = 32$

31. దొడ్డ దేవరాజ ఒడెయర్‌గారి సాధనలేవి ?

32. రెండవ ఆంగ్లో-సిఖ్ యుద్ధానికి గల కారణాలేమిటి ?

33. వార్తాపత్రిక భారతీయులలో రాష్ట్రీయతను ఎలా పెంపొందించింది ?

34. మైసూరు రాజ్య కాంగ్రెస్, మైసూరు చలో కార్యక్రమాన్ని ఎందువల్ల నిర్ణయించుకుంది ?

35. జునగడ్ రాష్ట్రం భారతంలో ఏ విధంగా విలీనమైనది ?

36. 1914లో ఆస్ట్రియ ఏ కారణంవల్ల సెర్బియాపై దాడిచేసింది ?

37. బర్మా ఏ విధంగా స్వతంత్ర్యమైంది ?

38. వర్గతత్వ నిర్మూలనకు భారత ప్రభుత్వం ఏ విధంగా శ్రమిస్తుంది ?

39. భద్రతా సమితిని ఐక్యరాజ్య సంస్థ యొక్క ప్రముఖ అంగంగా ఎందుకు పరిగణించడమైనది ?

40. భారతదేశం ఎందువల్ల ''అణ్వస్త్ర ప్రసరణ నిషేధ ఒప్పందానికి'' సమ్మతినివ్వలేదు ?

41. దఖ్ఖను పీఠభూమికి ఆర్థిక ప్రాముఖ్యత అధికం ఎందువల్ల ?

42. ప్రపంచంలో 'మైకా'కు చాలా గిరాకిగలదు ఎందువలన ?

43. జనుమ పరిశ్రమలు పశ్చిమ బెంగాల్ లోనే ఎందువల్ల ఎక్కువగా కేంద్రీకరించబడ్డాయి ?

44. భారతదేశంలో రోడ్ల ఉపయోగాలేమిటి ?

45. చిన్నతరహా మరియు చేనేత పరిశ్రమలకు ప్రభుత్వం ఏ విధంగా ప్రాముఖ్యతను అనుసరించింది ?

46. మూడవ పంచవార్షిక ప్రణాళిక ఓటమికి కారణాలేమిటి ?

VI. ఈ క్రింది ప్రతియొక్క ప్రశ్నకు ఆరు వాక్యములలో జవాబు వ్రాయుము : $6 \times 3 = 18$

47. భారతదేశంలో పోర్చుగీసులు తమ ప్రాబల్య విస్తరణకు ఎలా ప్రయత్నించారు ?

48. 1857 తిరుగుబాటుకు తోడ్పడిన పాలనాత్మక మరియు సామాజిక-మత కారణాలేవి ?

49. భారతదేశంలో ప్రాథమిక విద్య సార్వత్రీకరణకు ప్రభుత్వం ఏ విధంగా పోరాడుతుంది ?

50. 'ఆర్థిక అభివృద్ధిలో మానవ సంపన్మూలం అత్యంత ప్రముఖమైనది' ఈ నిర్వచనాన్ని సమర్థించండి.

51. కాఫీ మరియు టీని పండించడానికి అనువైన భౌగోళిక స్థితిగతులను పట్టీ చేయండి.

52. పంచవర్ష ప్రణాళికల ప్రారంభదశ నుండి మనదేశం నిధుల కొరతతో ఊగిసలాడుతుంది ఎందువల్ల ?

VII. ఈ క్రింది ప్రతియొక్క ప్రశ్నకు పది వాక్యములలో జవాబు వ్రాయుము : $3 \times 4 = 12$

53. స్వాతంత్ర్య సంగ్రామంలో సుభాష్‌చంద్ర బోసు ప్రముఖ పాత్ర వహించాడు. వివరించండి.

54. 'దీర్ఘకాలిక యుద్ధాలను నిరోధించడంలో ఐక్య రాజ్య సంస్థ సఫలీకృతమైనది' ఈ నిర్వచనాన్ని సమర్థించండి.

55. ''భారత దేశం వ్యవసాయ రంగ దేశం అయినా ఇంకా వెనుకబడేవుంది'' - కారణాలు తెల్పండి.

VIII. 56. భారతదేశ భూపటమును గీచి, దానిలో క్రిందనిచ్చిన వాటిని గుర్తించుము : 1 + 3 = 4

a) గల్ఫ్ ఆఫ్ మన్నార్ ( మన్నార్ జలసంధి )

b) విశాఖపట్టణం

c) నవసేవ

<u>సూచన : అంధ విద్యార్థులకు మాత్రమే : పర్యాయ ప్రశ్న</u> : ( ప్రశ్న సంఖ్య 56కి బదులుగా )

హిమాలయాలవల్ల ఉపయోగాలను కొన్నింటిని తెల్పండి. 4